చట్టాలపై అవగాహన ఉండాలి

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న న్యాయవాదులు

కామారెడ్డి, డిసెంబర్ 2 : కామారెడ్డి కోర్టు సముదాయ భవనంలో శనివారం చట్టాలపై జడ్జిలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆదేశాల మేరకు ప్రతి నెలా మొదటి శనివారం నిర్వహించాలనే ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా కోర్టు సముదాయంలో సాధారణ సమావేశం నిర్వహించారు. పోలీసు అధికారులకు విద్యుత్ చట్టాలపై అవగాహన కల్పించారు. కేసు విచారణలో లొసుగులు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అశోక్ శివరాం నాయక్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజ్‌గోపాల్‌గౌడ్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నిమ్మ దామోదర్‌రెడ్డి, నంద రమేశ్, శేషు, భిక్కనూరు సీఐ తిరుపయ్య, సదాశివనగర్ సీఐ రామన్, కామారెడ్డి సబ్‌డివిజన్ ఎస్సైలు, అటవీశాఖ అధికారులు, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శ్రీరాం హన్మాండ్లు, కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ పనుల పరిశీలన

బీబీపేట్‌లో నర్సరీ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో పూర్ణ చంద్రోదయకుమార్, ఏపీవో రజిని

బీబీపేట్, డిసెంబర్ 2 : నర్సరీ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో పూర్ణ చంద్రోదయకుమార్ అన్నారు. బీబీపేట్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నర్సరీ పనులను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. మండల కేంద్రంలోపాటు ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో త్వరగా బ్యాగ్ ఫిల్లింగ్ పనులు పూర్తిచేసి ప్రజలకు అవసరమయ్యే సీడ్స్ నాటాలన్నారు. ప్రతిరోజూ నీటిని పట్టాలని సూచించారు. సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పల్లవి భూమేశ్, ఏపీవో రజిని, టీఏ చంద్రశేఖర్, అటెండర్ అరుణ్, వన సేవకులు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

దోమకొండ, డిసెంబర్ 2 : మండలంలోని లింగుపల్లి రోడ్డులో ఎస్సై మురళి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది శనివారం వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారులను ఆపి వాహనాలకు సంబంధించిన అన్ని రకాల ధ్రువపత్రాలను పరిశీలించారు. సరైన ధ్రువ పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

లింగుపల్లి రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

పోచారం గెలవాలని ప్రత్యేక ప్రార్థనలు

బాన్సువాడ రూరల్, డిసెంబర్ 2 : బీఆర్ఎస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామంలో ముస్లింలు హజ్రత్ ఇబ్రహీం పాషా దర్గాలో శనివారం ప్రత్యేక పార్థనలు చేశారు. బాన్సువాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన పోచారం భారీ మెజార్టీతో గెలవాని వారు ప్రార్థించారు. కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మూడో సారి సీఎం కావాలని ప్రార్థించారు. పోచారం వెంటే నియోజకవర్గ ప్రజలు ఉన్నారని, బాన్సువాడలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. తొమ్మిది ఏండ్లల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. కార్యక్రమంలో మహ్మద్ వసీ, సమద్, మోహిన్, సాహీల్, అబూ ఖమర్ తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపేట్‌లోని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

కేశ్‌పల్లిలో ఆయుర్వేద శిబిరం

జక్రాన్‌పల్లి, డిసెంబర్ 2 : మండలంలోని కేశ్‌పల్లిలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల – పడకల్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. దీర్ఘకాలిక రోగాలు, రక్త పోటు, మధుమేహం, కీళ్లనొప్పులు, చర్మ రోగాలు, పక్షవాతం తదిత వారికి ఆయుర్వేదంలో మంచి మందులు ఉన్నాయని వైద్యురాలు లలిత తెలిపారు. గ్రామంలో పలువురికి వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మైదం మహేశ్వర్, ఎంపీటీసీ మున్నూరు గంగాధర్, ఉపసర్పంచ్ భాస్కర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి డి.శ్రీధర్, ఫార్మాసిస్ట్ వరలక్ష్మి, ఏఎన్ఎం సుజాత, మహేందర్, యాటకర్ల దేవేశ్, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ఆయుర్వేద శిబిరంలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది

'నేషనల్ ఒలింపియాడ్'కు జిల్లా ఉపాధ్యాయుడు

కామారెడ్డి రూరల్, డిసెంబర్ 2: గుజరాత్ రాష్ట్రంలోని వడోదరలో ముంబైలోని హోమిబాబా సెంటర్ ఫర్ సైన్స్, టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ ఆధ్వర్యంలో ఈ నెల 4 నుంచి 7 వరకు 'కెమెస్ట్రీ ఒలింపియాడ్ ప్రోగ్రామ్' నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి ఉన్నత పాఠశాల ఫిజిక్స్ ఉపాధ్యాయుడు ప్రవీణ్‌కుమార్ ఎంపిక య్యాడు.

దేశవ్యాప్తంగా నిర్వహించిన పరీక్ష ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు ఈ ప్రోగ్రాములో పాల్గొనునున్నారని ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఉచిత వసతితో పాటు ప్రయాణ ఖర్చులు కూడా చెల్లిస్తారని పేర్కొన్నారు.

రేపు బాస్కెట్‌బాల్, బీచ్ వాలీబాల్ ఎంపిక పోటీలు

నిజామాబాద్ స్పోర్ట్స్, డిసెంబర్ 2 : ఉమ్మడి జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్, బీచ్ వాలీబాల్ ఎంపిక పోటీలను నిజామాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి సంగీతారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ కేంద్రంలోని డీఎస్ఏ గ్రౌండ్స్‌లో ఈ నెల 4వ తేదీన బాస్కెట్‌బాల్ ఎంపికలు, 5వ తేదీన కలిగోట్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్‌లో బీచ్ వాలీబాల్ ఎంపికలు నిర్వహించనున్నట్లు వివరించారు.

మరిన్ని వివరాలకు పీఈటీలు రమేశ్ 9440007004, యాదగిరి 94902 94414 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపిన పోచారం సురేందర్‌రెడ్డి

చందూర్, డిసెంబర్ 2 : ఎన్నికల వేళ నియోజకవర్గంలో రాత్రింబవళ్లు పోచారం శ్రీనివాసరెడ్డికి మద్దతుగా ప్రచారం పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల వేళ హామీలిచ్చి, తర్వాత ప్రజల్లో కనబడని నాయకులను ప్రజలు నమ్మరని, ప్రజలకు ఎవరిని గెలిపించాలో తెలుసని పేర్కొన్నారు. నేడు (ఆదివారం) వెలువడనున్న ఫలితాల్లో పోచారం శ్రీనివాసరెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

నీమ్స్ పరీక్షకు హాల్‌టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి

కామారెడ్డి, డిసెంబర్ 2 : నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష ఈ నెల 10వ తేదీ ఆదివారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు డీఈవో రాజు శనివారం తెలిపారు. హాల్‌టికెట్లను ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయ వెబ్‌సైట్ http//bse.telangana.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకొనుటకు ఏ ఐడీ, పాస్‌వర్డ్‌తో రిజిస్టర్ చేశారో అదే ఐడీ, పాస్‌వర్డ్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.

కౌంటింగ్‌కు వచ్చే వారికోసం నిజామాబాద్ అమృత గార్డెన్‌లో ఏర్పాట్లు

బాన్సువాడ టౌన్, డిసెంబర్ 2 : నిజామాబాద్ పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌కు బాన్సువాడ నియోజకవర్గం నుంచి వచ్చే వారి కోసం నిజామాబాద్ నుంచి హైదరాబాద్‌కు వెళ్లే దారిలో ఉన్న అమృత గార్డెన్‌లో ఏర్పాట్లు చేసినట్లు డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి తెలిపారు. కౌంటింగ్‌కు వచ్చే ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అభిమానులు ఈ విషయాన్ని గమనించగలరని విజ్ఞప్తి చేశారు.

కృషి విజ్ఞాన్ కేంద్రంలో వ్యవసాయ విద్యా దినోత్సవం

కార్యక్రమంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త, హాజరైన విద్యార్థులు

రుద్రూర్, డిసెంబర్ 2 : మండలకేంద్రంలోని కృషి విజ్ఞాన్ కేంద్రంలో వ్యవసాయ విద్యా దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ జయంతిని పురస్కరించుకొని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం –కృషి విజ్ఞాన కేంద్రం, ఆహార విజ్ఞాన, సాంకేతిక కళాశాల, వ్యవసాయ పాలిటెక్నిక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ డాక్టర్ అంజయ్య మాట్లాడుతూ.. దేశ స్థూల వ్యవసాయోత్పత్తి లో వ్యవసాయ రంగం ప్రాముఖ్యత, నేల ప్రాముఖ్యత, సంరక్షణ తదితర అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.